# సహాజ రీసెర్చి

శ్రీ దాపా కౌస్తుభము

ఇది సమాజ పరిశోధనలు చేసి వ్రాసిన గ్రంథము. పరిశోధనలకు తగిన ఆధారములు చాలా చూపించినారు గ్రంథము ప్రచురించే ముహూర్తంకొరకు జ్యోతిశ్శాస్త్రజ్ఞుల సభ చేసి వారు నిర్ణయించిన (Psychological Moment) సైకలాజికల్ మోమెంటులోనే ప్రచురిస్తారు. అంతవరకూ గ్రంథ కర్తగారి అంతరంగ స్నేహితులకు మాత్రం యీ గ్రంథము చూపుతున్నారు. నన్నుకూడా చదవమన్నారు. నాతో సప్త మహా ఋషుల సంఖ్య పూర్తిచేస్తామన్నారు. అయితే మీ స్నేహితులు సప్త మహాఋషులంతటి వారా అని నేను ప్రశ్నించాను. అవును కలికాలపు ఋషులు అన్నారు. అదికాదు సప్త గ్రహ కూటం అంటే బాగుంటుందేమో అన్నాను.

గ్రంథం ప్రచురించేముందు మచ్చుకు కొన్నికొన్ని రీసెర్చి ఘట్టాలు పత్రికలలో పడేస్తే మంచి అడ్వర్టైజ్‌మెంటు (Advertisement)గా వుంటుంది. అని సలహా చెప్పాను. అయితే అయిదారు ఘట్టాల్లో "రీసెర్చిలో" నుంచి యేరి బహుక్లుప్తముగా పేపర్లకు వ్రాద్దామన్నారు. కాని, శ్రీమతి "వెంకి" పాటలలోని రసంలాగ దానిలో వేదాంత రీత్యా జీవాత్మ పరమాత్మ భావం, కళా రీత్యా నాయకీ నాయకభావం పూర్తిగా అభినయంతో సహా పాడితేనేగాని మందబుద్ధులు తెలుసుకోలేరు. మరి కొందరికి అగమ్య గోచరంగా భావ కవిత్వం లాగా వుంటుందేమో అని కూడా సందేహించినారు. చివరకు తునక తునకలుగా అయిదారు ఘట్టాలు సూపించ అంగీకరించారు.

ఇప్పటికి ముప్పై సంవత్సరాల క్రితం "ఆంధ్ర ప్రకాశిక"లో వ్రాసిన సామాజికుల "Religious Pose" అనేడి రీసెర్చి తిరిగి బైటపెట్టి అప్పటికంటే యిప్పుడే Religious Pose సహజంగా కనబడేటట్టు చేస్తూన్నారని ఉదాహరణపూర్వకంగా స్థిరపరచినారు. అప్పటికంటె యిప్పుడే సమాజములో కళానైపుణ్యం హెచ్చుగుటకు కారణం విద్యావతులుకూడా హాజరగుట అని తేల్చారు ఇప్పుడు కళారాధన (Compulosy) ముఖ్యం, దైవారాధన (Optional) యిష్టానుసారం అని కూడా రూఢి పరిచారు.

పూర్వపు సమాజములో అంటరానివారు అంతగా లేరు. ఇపుడు అంతా వారే.

పూర్వం వేసవికాలంలోకూడా సమాజము యేడు గంటలకే ప్రారంభము. యిపుడు యెనిమిది తొమ్మిది గంటలకే ప్రారంభము. అనగా రెండుగంటలు జాస్తీ అన్నమాట. యీ జాస్తీ స్థూలశరీరాభివృద్ధికా? సూక్ష్మశరీరాభివృద్ధికా? అనే రీసెర్చి విపులంగా చేసినారు

పూర్వం సహజప్రార్థనలు. యిపుడు భాషాపూరితములైన భావకవిత్వాలుగల ప్రార్థనలు. ఇందునుగూర్చి ఉదాహరణలతో కూడిన చర్చలు.

పూర్వపు సాధనలకు కొత్తవి కలిపితే ఏకత్వం పోతుంది. కొన్ని యెత్తివేస్తే పరిపూర్ణత్వం పోతుంది. యీ సమస్యవిషయమై విపులమైన రీసెర్చి.

యజ్ఞోపవీతపు బ్రహ్మముడి విచారణలో బ్రహ్మ, విష్ణు, మహేస్వర్ల సింబల్సు అనేదాన్ని యీ కొత్త రీసెర్చిలో పంది, కుక్క, గాడిద అను జంతుత్రయానకు సింబల్సు అనిన్నీ ఇదే ఋషిప్రోక్తమనిన్నీ తేల్చి విషయమును తుక్కు, తుక్కుగా యేకేరు.

యీ కడసారి (Original) ఒరిజినల్ (Research) రీసెర్చికిని, ఆలయములో ఉపయోగించిన భాషానైపుణ్యానికిని నోబులు బహుమానం (Noble Prize) యీయవచ్చునన్న సిఫార్సును ఖండించి పెద్ద బాంబు (Bomb) వేల్చేశారు.

ఇంకా యీలాటి రీసెర్చిలు యెన్నెన్నో వున్నాయి.

"బ్రహ్మకృపాహి కేవలమ్."